అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 29 జూలై 2025 పేజీలు : 04

# తుంగభద్రకు మళ్ళీ వరద ఉధృతి...

- I లక్ష క్యూసెక్కుల నీరు నదిలోకి విడుదల
- కంప్లి గంగావతి మార్గంలో తుంగభద్ర నదిపై గల వంతెన వరకు వచ్చిన నీటి ప్రవాహం...
- వాహనాల సంచారం బంద్... - హంపిలో నీట మునిగిన స్మారకాలు



కంప్లి గంగావతి మార్గంలో తుంగభద్ర నదిపై గల వంతెన మీదుగా ప్రవహిస్తున్న నీటి ప్రవాహం

**బళ్లారి,జులై28(ప్రభాతవార్త)**

తుంగభద్ర జలాశయానికి మళ్లీ వరద ఉధృతి పెరిగింది. 15 రోజుల వ్యవధిలో రెండోసారి జలాశయం నుండి నదిలోకి భారీ స్థాయిలో నీటిని వదిలారు. సోమవారం నాడు జలాశయానికి 90 వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో రాగా అంతే స్థాయిలో డ్యాం గేట్లు తెరిచి నదిలోకి నీరు విడుదల చేశారు. మంగళవారం అర్ధరాత్రి సమయానికి లక్ష క్యూసెక్కులపైగా నీటిని దిగువకు వదిలే అవకాశం ఉన్నట్లు టీ బి బోర్డు అధికారుల సమాచారం. తుంగభద్ర నదిలో ప్రమాదకర స్థాయిలో నీరు ప్రవహిస్తుండడంతో విజయనగర, బళ్లారి జిల్లాల పరిధిలో అధికార యంత్రాంగం తుంగభద్ర నది తీర ప్రాంతాల్లో గల గ్రామాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే రెవెన్యూ అధికారులు, సిబ్బంది నది వద్దకు చేరుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కంప్లి గంగావతి మార్గంలో తుంగభద్ర నదిపై గల వంతెన పై వాహనాల రాకపోకలను బంద్ చేశారు. నదికి ఇరువైపులా రోడ్డుకు అడ్డంగా భారీ కేడ్లు పెట్టి పోలీసులు వంతెన పై సంచరించకుండా ఉండేలా బందోబస్తు చేపట్టారు. కాకా విశ్వవిఖ్యాత పర్యాటక స్థలమైన హంపిలో తుంగభద్ర నది తీరంలో గల చారిత్రక స్మారకాలు, పురాతన దేవాలయాలు, నీట మునిగాయి. దీంతో పర్యాటకుల్ని తుంగభద్ర నది వద్దకు వెళ్లకుండా పోలీసులు విస్తృత నియంత్రణ చర్యలు చేపట్టారు. హంపిలో గల పురందరదాసు మంటపం పూర్తిగా నీట మునిగింది. హంపి చక్రతీర్థ వద్దగల శ్రీరామ లక్ష్మణుల దేవాలయం వరకు నీరు రావడంతో భక్తుల రాకపై నిషేధం విధించారు. సిరుగుప్ప తాలూకాలో నది తీర ప్రాంతాల్లో రైతులు ఏర్పాటు చేసుకున్న పంప్ సెట్లు నీట మునగడంతో పంప్ సెట్ మోటార్లను అతి కష్టం మీద రైతులు ఒడ్డుకు తీసుకొచ్చే ప్రయత్నం చేయడం కనిపించింది.

# మిగులు నీటితో పీఏబీఆర్‌ను నింపండి

-రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, జూలై 28 ప్రభాతవార్త**

పీఏబీఆర్ జలాశయాన్ని మిగులు నీటితో (సర్ప్లస్ వాటర్) నింపాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం సమాచార పౌర సంబంధాలశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. పీఏబీఆర్ నిండేలోగా హంద్రీనీవా కాలువ వెడల్పు ఫేజ్-2 పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. హంద్రీనీవా ప్రధాన కాలువలో రాగులపాడు గ్రామంవద్దగల పంప్ స్టేషన్ నుండి 8 పంపులతో నీటి ఎత్తిపోతలు జరుగుతున్నాయని త్వరలోనే జీడిపల్లి జలాశయం నిండబోతోందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

# ఎస్.బి.ఐ. లో భారీ దోపిడి

- రూ. 37.92 లక్షలు నగదు, కేజీకి పైగా బంగారం చోరీ




ఎస్.బి.ఐ ఇదే

**హిందూపురం జులై 28 ప్రభాతవార్త**

హిందూపురంలో దోపిడీ, దొంగతనాలు చేస్తూ దొంగలు చెలరేగిపోతున్నారు. తాజాగా హిందూపురం అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తూముకుంట చెక్పోస్ట్ లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో భారీ దోపిడీ జరిగింది. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో బ్యాంక్ అధికారులు వచ్చి బ్యాంకు తలుపులు తెరువగా దోపిడీ జరిగిన విషయం బయటపడింది. పోలీసులకు సమాచారం అందడంతో డిఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో సిఐ కరీం, ఎస్ఐ ముని ప్రతాప్ సిబ్బంది అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బ్యాంకు డైనింగ్ హాల్ కు ఉన్న ఐరన్ గ్రిల్ కిటికీ ని కట్ చేసి లోపలికి ప్రవేశించిన దొంగలు ఏకంగా బ్యాంకు సేఫ్ లాకర్ ను టార్గెట్ చేశారు. గ్యాస్ కట్టర్ తో సేఫ్ లాకర్ డోర్ ను కట్ చేసి లాక్ ను పగలగొట్టారు. నగదు ఎంత చోరీకి గురైందన్న వివరాలు సుదీర్ఘంగా ఉదయం నుంచి సాయంకాలం వరకు ప్రజలు నగదు చెల్లింపులు ఎంత చేశారు అన్న వాటిని పరిశీలించి లెక్క తేల్చారు. రూ. 37.92 లక్షలు చోరీ అయినట్టు గుర్తించారు. అదేవిధంగా ప్రజలు కుదువపెట్టిన బంగారు ఆభరణాలు ఎంత పోయాయి అన్న విషయంపై కూడా లెక్క కట్టారు. ప్రాథమికంగా ఒక కేజీకి పైగా బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయని పోలీసు వర్గాలు తెలిపాయి. హిందూపురం నుంచి బెంగళూరు వెళ్లే ప్రధాన రహదారికి సమీపంలో పారిశ్రామిక వాడలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో యదేచ్ఛగా దొంగలు దోపిడీకి పాల్పడడం ప్రజల్లో తీవ్ర కలకలం, ఆందోళన రేకెత్తించింది. ఈ ఘటనపై మీడియాతో డిఎస్పి మాట్లాడుతూ బ్యాంకు వెలుపల లోపల సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. అయితే కొన్నిచోట్ల సీసీ కెమెరా వైర్లను కట్ చేసినట్లు చెప్పారు. దోపిడీకి ముగ్గురు, నలుగురు పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని పూర్తి విచారణ చేశాక వివరాలు వెల్లడిస్తామన్నారు. క్లూస్ టీం రంగంలోకి దిగి వివరాలు సేకరించింది. కాగా ఎస్బిఐ లాంటి ప్రధాన బ్యాంకు కూడా సెక్యూరిటీ గార్డు నియమించకపోవడం వల్లే దొంగలకు తమ పని సులువుగా చేసుకునే అవకాశం దక్కిందని విమర్శలు వస్తున్నాయి. అంతేకాకుండా రెండు నెలల కిందట బ్యాంకు ను పరిశీలించిన పోలీసులు డైనింగ్ హాల్ కిటికీని బ్యాంకు భద్రత దృష్ట్యా మూసివేయాలని సూచించినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో ఈ దోపిడీకి ఒక కారణం అయ్యింది. గత నెలలో కిరికెర సమీపంలోని వెంకటాద్రి గ్రీన్స్ లే అవుట్ లో రాత్రి 8:30 గంటల సమయంలో ఇల్లు దోపిడీ సంఘటన మరువకముందే బ్యాంకు దోపిడీ జరగడం ప్రజలను షాక్ కు గురి చేస్తోంది. ఇంట్లో మనుషులందరినీ కత్తులతో బెదిరించి చేతులు కట్టేసి దాదాపు 25 తులాల బంగారు ఆభరణాలు చోరీకి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఒకరు మాత్రమే దొరకగా మిగిలిన నలుగురు పరారీలో ఉన్నారు.





మీడియాతో డిఎస్పీ మహేష్

సేఫ్ లాకర్ పగలగొట్టిన దృశ్యం

# అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యం

కర్ణాటక సర్కార్ కంటే ఆంధ్ర సర్కార్ పింఛన్ లో ముందంజ
మీ అందరి ఆశీస్సులతో భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు సాగునీరు ప్రభుత్వ విప్ కాలవ



గజమాలతో స్వాగతిస్తున్న ప్రజలు

**గుమ్మగట్ట జూలై 28 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలోనూ సంక్షేమంలోనూ ముందు ఉన్నది అని ప్రభుత్వ విప్ కాలవ అన్నారు సోమవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రంగచేడు గ్రామంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు రంగ చేడు గ్రామస్తులు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు నాయకులు విప్ కాలవ శ్రీనివాసులను గజమాలతో ఘనంగా స్వాగతం పలుకుతూ టపాకులు కాలుస్తూ డీజే పాటలతో సందడి చేశారు కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రంగ చేడు గ్రామానికి ప్రభుత్వం ద్వారా ఎంతో మేలు జరిగినదని సిసి రోడ్లు తారు రోడ్డు గోకులం షెడ్లు తల్లికి వందనం పింఛన్లు పెంపు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఆగస్టు రెండవ తేదీన అన్నదాత సుఖీభవ తదితర సుపరిపాలనలో సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికి అందాయి రాబోయే రోజుల్లో కూడా అందుతాయి మంచి రోజులు వస్తాయి స్థానిక సంస్థ ఎన్నికల్లో తోడుగా నిలబడండి రంగుచేడును ఇంకా అభివృద్ధి చేసి నిరూపిస్తామని సభాముఖంగా తెలియపాటు చేశారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ గిరి మల్లప్ప క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాగుండాలి రాయదుర్గం నియోజకవర్గం లో కాలువ శ్రీనివాసులు బాగుండాలి అప్పుడే మన రాష్ట్రం బాగుపడుతుందని మాట్లాడారు తదనంతరం గడపగడపకు వెళ్లి సూపర్ సిక్స్ సుపరిపాలన వివరాలు లబ్ధిదారులను వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరి మల్లప్ప క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ బేలోడు సంజీవ మాజీ సర్పంచ్ రంగడు గుమ్మగట్ట సదా శివ గోన బావి కాంట్రాక్టర్ వడ్డే దుర్గేష్ రంగ చేడు చుట్టుపక్కల గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పరిశుభ్రమైన త్రాగునీరూ అందించండి అర్జీలు వేగాంతంగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్..



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్ .చేతన్

**శ్రీ సత్య సాయి జిల్లా,జులై 28 , ప్రభాతవార్త ప్రతినిధి**

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వసతి గృహాల్లో శుభ్రత లేకపోయినా, కలుషిత తాగునీరు సరఫరా అయినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డిఆర్డీఏ పిడి నరసయ్య, డిపివో సమత తదితర ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ, ఓవర్ హెడ్ ట్యాంకులను సంబంధిత అధికారులు నిరంతరం తనిఖీ చేసి శుభ్రంగా ఉండేలా చూడాలని, తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు తప్పక వసతి గృహాలు సందర్శించి వసతి గృహాలలో నీటి వసతి, ఓవర్ హెడ్ ట్యాంక్ క్లీనింగ్, వాష్ రూమ్స్, పైప్ లైన్స్ , కిచెన్ తనిఖీ చేసి సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ఈ రోజు కార్యక్రమంలో పుట్టపర్తి 77, పెనుకొండ 55, ధర్మవరం73 మరియు కదిరి29 వినతులు మొత్తం 234 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి సముచిత స్థానాన్ని కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

సహకార సంఘాన్ని బలోపేతం చేస్తాం : మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి







ప్రమాణ స్వీకారం చేస్తున్న అధ్యక్షుడు డైరెక్టర్లు దృశ్యం

**అమరాపురం జులై 28 ప్రభాతవార్త**

అమరాపురం జులై 28 ప్రబాతవామ్మండలకేంద్రమైన అమరాపురం ఎంపీడీవో కార్యాలయావరణంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా గణేష్ డైరెక్టర్లుగా జనసేన నాయకుడు డాక్టర్ ధనుంజయ, దాదాపీర్ ల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంనకు టిడిపి మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారాన్ని సహకార సంఘం సీఈఓ మంజు నాథ్ గురుమూర్తిల ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా గణేష్, డైరెక్టర్లుగా జనసేన నాయకుడు డాక్టర్ ధనుంజయ, దాదా పీర్ లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి కచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తుందని దీనికి ఉదాహరణగా కష్టకాలంలో కన్వీనర్ గా పనిచేసిన గణేష్ కు ప్రభుత్వ పరిధిలోని సహకార సంఘం అధ్యక్షుడిగా కేటాయించడమే అన్నారు. సహకార సంఘం పరిధిలో రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ రంగం అనుబంధ రంగం అభివృద్ధికి తోడ్పడుతూ రైతులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఐదు సంవత్సరాలు వైకాపా పాలనలో రైతులకు మద్దతు ధరలు లేక ఇబ్బందులు పడ్డ పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసారంగానికి పెద్దపీట వేస్తున్నట్లు వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ క్రింద రైతుల ఖాతాలో నగదు జమ చేస్తారన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చిన తక్షణం మాట మార్చారని చంద్రబాబు ఏడాది పాలనలో రైతులకు కౌలు రైతులకు కూడా ఆదుకున్నారన్నారు. సహకార సంఘం ద్వారా 100 కోట్లతో నియోజకవర్గంలో రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రుణాలు తీసుకున్న రైతులు తిరిగి చెల్లించి సహకార సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. పార్టీలో అంతర్గత విభేదాలను పక్కనపెట్టి ప్రతి నాయకుడు పార్టీ కోసం పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కూడా నియోజకవర్గానికి రప్పించి అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. మంత్రుల రాకతోనే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మంజూరైనట్లు ఆయన తెలిపారు . వైకాపా నాయకుల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ రైతు బంధు పథకం కింద జీరో వడ్డీతో రుణాలను వక్క రైతులకు అందించే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు అయన తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి నుండి హిరియూర్ హైవే రోడ్డు మంజూరైనట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పార్టీ కోసం ప్రతి నాయకుడు కృషి చేయాలని తెలిపారు. అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళుతున్నట్లు దీన్ని జీర్ణించుకోలేని వైకాపా నాయకులు అసత్య ప్రచారాలతో ప్రజల్లోకి చంద్రబాబు పేరు తీసుకెళ్తున్నారనిదీన్ని ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన కోరారు. అనంతరం విచ్చేసిన ప్రముఖులకు మరియు ప్రమాణస్వీకారకర్తలకు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనరసింహం ఎంపీడీవో రామారావు,మడకశిర మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు గురుమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మండల క్లస్టర్ కన్వీనర్ లు నవీన్ కుమార్, కృష్ణమూర్తి, క్లస్టర్ పోకన్వీనర్లు తారక్ మంజు, చెన్నప్ప, తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, కేఎన్ పల్లి సురేష్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎమ్ శివకుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగోనపల్లి మంజునాథ్ , బిజెపి నాయకులు ఎన్ ఆర్ హనుమంతరాయప్ప, సిహెచ్ హనుమంతరాయప్ప, జనసేన పార్టీ నాయకులు నవీన్ కుమార్, శివకుమార్, అనిల్, గురు, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, డీలర్లు నాగరాజ్, జయన్న, నాయకులు పరమేశ్వరప్ప, చెన్న బసప్ప, పులి కుంట నాగరాజు, రాధాకృష్ణ, శ్రీనివాస్, నాగరాజ్, కుమార్ స్వామి, తిప్పజ్జ, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, గిరీష్, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, ఎంజారప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు విరుపాక్ష చంద్రశేఖర్ గుప్తా పులికుంట నాగరాజు,రాజు జిటి అనిల్ కుమార్, చెరువు సంఘం ప్రెసిడెంట్లు నరసింహమూర్తి ,శివరామప్ప, తిప్పేస్వామి, గిరీష్, మంజు, రెడ్డి, తమ్మడేపల్లి హనుమంతరాయ, ఎంపిటిసి ఓంకార్ స్వామి ఉప్పర్లపల్లి శివకుమార్, జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరుకుపోయిన లైబ్రరీ సెస్ బకాయిలు...!

- జూన్ నాటికి రూ.52718005లు పెండింగ్ - చెల్లించాలని కమిషనర్లు,కార్యదర్శులకు నోటీసులు జారీ
- అయినా కూడా స్పందించని వైనం - దిక్కుతోచని స్థితిలో గ్రంథాలయ సంస్థ అధికారులు




**అనంతపురం న్యూటౌన్, జూలై 28 ప్రభాతవార్త**

కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయతీ కార్యాలయాలు, ఏపీఐఐసీలో ప్రజలు నుండి వసూళ్లు చేస్తున్న పన్నులలో 8 శాతం లైబ్రరీ సెస్‌లను సక్రమంగా చెల్లించకపోవడంతో బకాయిలు పెరుకుపోతున్నాయి. బకాయిలు చెల్లించాలని గ్రంథాలయ సంస్థ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నప్పటికీ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు స్పందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో గ్రంథాలయ సంస్థ అధికారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం కార్పొరేషన్, ఎనిమిది మున్సిపాలిటీలు, మూడు నగర పంచాయతీలు, గ్రామ పంచాయతీలు, ఏపీఐఐసీలో ప్రతి ఎడాది ప్రజలు నుండి వసూళ్లు చేస్తున్న పన్నులలో లైబ్రరీలకు 8 శాతం సెస్ చెల్లించాలనే ప్రభుత్వ నిబంధన వుంది. ఆ లైబ్రరీ సెస్‌లను గ్రంథాలయాల నిర్వహణ కోసం ఖర్చు చేయడం జరుగుతుంది.గతంలో మున్సిపాలిటీ-పంచాయతీలు లైబ్రరీ సెస్‌ను వేర్వేరుగా వసూళ్లు చేసి వెంటనే గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్‌ను చెల్లించేవారు. అయితే దాదాపు పదేళ్ల నుండి మున్సిపాలిటీలు, పంచాయతీల పన్నులతో పాటు లైబ్రరీ సెస్‌ను కూడా కలిపి వసూళ్లు చేస్తున్నారు. కానీ లైబరీలకు చెల్లించాల్సిన సెస్‌ను చెల్లించకుండా కమిషనర్లు, కార్యదర్శిలు నిర్లక్ష్యం చేయడం వలన పన్నుల బకాయిలు పెరుకుపోతున్నాయి. అందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూన్ నాటికి అనంతపురం కార్పొరేషన్ నుండి రూ.26061300ల లైబ్రరీ సెస్ చెల్లించాల్సివుంది. కానీ నేటికీ ఒక్క రుపాయిలు కూడా చెల్లించకపోవడం దారుణం. అలాగే అలాగే గుత్తి మున్సిపాలిటీ నుండి రూ.902816లు, గుంతకల్లు మున్సిపాలిటీ నుండి రూ.1893658లు, రాయదుర్గం మున్సిపాలిటీ నుండి రూ.1889635లు, తాడిపత్రి మున్సిపా లిటీ నుండి రూ.872378లు, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ నుండి రూ.రూ.2022839లు, హిందూపురం మున్సిపాలిటీ నుండి రూ.2047906లు, ధర్మవరం మున్సిపాలిటీ నుండి రూ.6258298లు, కదిరి మునిసిపాలిటీ నుండి రూ.2545200లు,పుట్టపర్తి (ఎన్‌పి) నుండి రూ.1834586లు, మడకశిర (ఎన్‌పి) నుండి రూ.741101లు, పెనుకొండ (ఎన్‌పి) నుండి రూ. 977533లు, పంచాయతీలు నుండి రూ.4670755లు, ఇలా మొత్తం రూ.5721285లకు గాను జూన్ నాటికి రూ.4303280లు పన్నులు మాత్రమే వసూళ్లు అయ్యింది. ఇంకా రూ.52718005లు పన్నులు వసూళ్లు కావాల్సివుంది. ఏపీఐఐసీ నుండి రావాల్సిన రూ.662814ల లైబ్రరీ సెస్‌ను చెల్లించడం జరిగింది. మిగిలిన ఆయా మున్సిపాలిటీ కమిషన్లకు, పంచాయతీ కార్యదర్శులకు జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు నోటీసులు జారీ లైబ్రరీ సెస్ చెల్లించాలని కోరుతున్నప్పటికీ కనీసం ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. మరొక వైపు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఉన్నతాధికారులు సెస్ బకాయిలను వసూళ్లు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. అయితే కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు మాత్రం లైబ్రరీ సెస్‌ను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుండటంతో అధికారులకు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు రెండు పన్నులు కమిషనర్లు, కార్యదర్శులు వసూళ్లు చేస్తున్నప్పుడు లైబ్రరీ సెస్‌ను ఎప్పటికప్పుడు చెల్లించకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదు. కనీసం ఇప్పటికైనా కమిషనర్లు, కార్యదర్శులు నిర్లక్ష్యం వీడి వెంటనే లైబ్రరీ సెస్ బకాయిలను చెల్లించాలని పాఠకులు కోరుతున్నారు.

**.సెస్ బకాయిలు చెల్లించాలని కోరుతున్నాము: జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ నాటికి గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన 8 శాతం లైబ్రరీ సెస్ బకాయిలు రూ.52718005లు ఉన్నాయి. సెస్ బకాయిలు చెల్లించాలని ఆయా కార్పొరేషన్, మున్సిపాలిటీ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు జారీ చేసి కోరుతున్నాము. త్వరలోనే సెస్ బకాయిలు మొత ం వసూళ్లు చేస్తాం.

# టెంపుల్ సర్క్యూట్‌గా కదిరి...

- రూ 5 కోట్లతో విద్యుత్ టవర్ల, ఐమాక్స్ విద్యద్ దీపాల ఏర్పాటు భూమిపూజ
- ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలు అమలు చేస్తున్నాం
- మీడియా సమావేశంలో కందికుంట



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, జూలై 28, ప్రభాతవార్త :**

, నాయకుల సమిష్ట సహకారంతో కదిరి పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో రూ 5 కోట్ల అభివృద్ధి పనులు విద్యుత్ టవర్ల నిర్మాణానికి, ఐమాక్స్ లైట్లు ఏర్పాటుకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కూటమి నాయకులతో కలసి భూమిపూజ చేశారు.

అనంతరం మున్సిపల్ కారా ్యలయంలో వివిధ అధికారులతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.... ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ఖాద్రీ లక్ష్మినరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు, గణేష్ నిమజ్జనం సందర్భంగా పట్టణంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు గురౌతున్నారని విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం కోసం పట్టణంలో అండర్ కేబుల్ వ్యవస్థ నిర్మాణంలో భాగంగా పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని టెంపుల్ సర్క్యూట్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటకుల రాకతో వ్యాపారాలు అభివృద్ధి చెంది పట్టణాభివృద్ది జరగుతుందన్నారు. 2014 టిడిపి ప్రభుత్వ హయాంలో శ్రీవారికి ప్రభుత్వం నుండి పట్టువస్త్రాలు సమరి ్పంచే జీవోను తీసువచ్చిన ఘనత తమకే దక్కుతుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని కర్నాటక రాష్ట్రం బెంగళూరుకు వెళ్లే భారీ వాహనాలను బైపాస్‌పై వెళ్లేలా త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మదనపల్లి రోడ్డు కౌలేపల్లి వద్ద బైపాస్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించి అక్కడ బైపాస్ రోడ్డు పనులను పూర్తి చేసి ఆగస్టులోగా పూర్తిచేస్తామన్నారు. కుటాగుళ్ల-పులివెందుల బైపాస్ రోడ్డు పూర్తికి కొంత భూసేకరణ ప్రక్రియ కొంత ఆలస్యం అవుతుందని ఈ సమస్యను పరిష్కరించి బైపాస్ రోడ్డును పూర్తిస్తాయిలో అందుబాటులోకి తీసువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అధ్యాద్మికతను పెంపొందించేందుకు టెంపుల్ సర్క్యూట్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కొన్ని అవాంతరాలు ఎదురైనా పట్టణ ప్రజలు తమ వంతు బాధ్యతగా భావించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. పట్టణంనలువైపులా స్మశాన వాటికకు భూమి కేటాయించామన్నారు. పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలు చోరీలు అరికట్టడానికి రూ 43లక్షల రూపాయాలతో నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎమ్మెఎస్ పార్థసారథి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, ఆర్డీఓ వివిఎస్ శర్మ, డిఎస్పీ శివనారాయణస్వామి, మున్సిపల్ కమీషనర్ కిరణ్‌కుమార్, ఆర్టీసి డియం మైనుద్దీన్, విద్యుత్ శాఖ డిఈ మోసెస్, పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పాలవల పవన్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

02ATP28_02ATP28.qxd 28-07-2025 PM 11:21 Page 1



## పెద్దిరెడ్డిని కలిసిన లేపాక్షి వైకాపా నాయకులు



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన వైకాపా నాయకులు

**లేపాక్షి, జూలై 28 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాయలసీమ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని లేపాక్షి మండల వైకాపా నాయకులు తిరుపతిలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గం రాజకీయాలపై వారు చర్చించారు. ఓ కార్యాచరణ రూపొందించుకొని ఇంటింటా గతంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పథకాలపై ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన వారిలో వైకాపా మండల కన్వీనర్ నిసార్ అహ్మద్, వైస్ ఎంపిపి ఆంజనరెడ్డి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చరణ్‌రెడ్డి, లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఉదయ్‌కుమార్, తదితరులు వున్నారు.

## బసవన్న స్వామి వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి



వేడుకల్లో పాల్గొన్న జడ్పీటీసీ

**అగళి ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని జంగమరపల్లి గ్రామంలో వెలిసిన పురాతన బసవన్న స్వామి వేడుకల్లో జడ్పిటిసి ఉమేన్స్ పాల్గొన్నారు బసవన్నను వివిధ రూపాల్లో అభిషేకాలు చేసి అలంకరించారు ఇది రకాల పూలతో చూడముచ్చటగా అలంకరణ చేశారు బసవన్న స్వామి పూజలో పాల్గొంటే అన్ని మంచే జరుగుతాయని భక్తుల విశ్వాసం ఈ పూజా కార్యక్రమంలో ఈ వేడుకల్లో జెడ్పిటిసి ఉమేష్ పాల్గొని మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివన్న రాజగోపాల్ గంగప్ప బాబు లోహిత్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ కక్ష సాధింపు చర్య



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన మాజీ డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

**తాడిమర్రి జులై 28 (ప్రభాతవార్త)**

రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకుందని ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు, అరెస్టులు, చేయిస్తున్నారని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ప్రభుత్వం కక్షపూరితంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. సోమవారం రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి మిథున్ రెడ్డి అరెస్టుపై విచారం వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే నాయకులపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని పెద్దిరెడ్డి కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోపాటురాష్ట్ర ప్రజల అండదండలు ఆశీర్వాదాలు ఎప్పటికీ ఉంటాయని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు త్వరలోనేతగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన వారిలో అడ్వకేట్ నాగిరెడ్డి వైసీపీ సత్యసాయి జిల్లా నాయకులు జోల్లి రెడ్డి అశ్వర్థ, వెంకట్ పాల్గొన్నారు.

## ఊరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**హిందూపురం టౌన్ జులై 28 ప్రభాతవార్త**



మృతి చెందిన జాస్మిన్

హిందూపురం మండలం తూముకుంట గ్రామంలో సోమవారం జాస్మిన్ 27 ఊరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మడకశిర కు చెందిన జాస్మిన్ కు తూముకుంటకు చెందిన దాదాపీర్ తో ఏడాది క్రితం రెండవ వివాహం జరిగింది. భర్త దాదా పీర్ వేధింపులు తాళలేక తమ కుమార్తె ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తూ హిందూపురం అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చందకచర్ల గ్రామం లో వర్షం కోసం

## బొడ్రాయికి 101బిందెల నీటి తో అభిషేకం



నీటితో అభిషేకం చేస్తున్న భక్తులు

**మడకశిర జులై 28 ప్రభాతవార్త:**

మడకశిర మండల పరిధిలోని చందకచర్ల గ్రామ పంచాయతీ ప్రజలు గ్రామ రైతులు అందరూ కలిసి భక్తి శ్రద్దలతో చందకచర్ల గ్రామం లో వర్షం రాక కోసం బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి 101 బిందెల నీటి తో అభిషేకం చేశారు. అనంతరం గ్రామం లో వెలసిన శ్రీఆంజనేయస్వామికి, శివుడికి, బీరప్పస్వామికి, పాతలప్ప స్వామికి, గంగమ్మ తల్లికి, యల్లమ్మ దేవికి, మారెమ్మ తల్లికి, చౌడమ్మ దేవి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించి గోవులకు పూజ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుకుంట గ్రామంలో రచ్చబండ.

హాజరుకానున్న మంత్రి సవిత.

**రొద్దం. జులై 28 ప్రభాతవార్త.**

మండల పరిధిలోని నల్లూరు పంచాయతీ కల్లుకుంట గ్రామంలో మంగళవారం ఉదయం 10 గంటలకు రచ్చబండ కార్యక్రమం చేపట్టామని మండల కన్వీనర్ నరహరి ఒక ప్రకటనలో తెలియజేశాడు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత హాజరు అవుతారని మండల తెదేపా బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది

## సింగిల్ విండో అధ్యక్షుడిగా మద్దనకుంటప్ప ప్రమాణస్వీకారం

ముఖ్య అతిథులుగా ఎంఎల్ఏ,మాజీ ఎంఎల్సీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ

**గుడిబండ 28 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మందలపల్లి సింగిల్ విండో అధ్యక్షుడిగా మద్దనకుంటప్ప, డైరెక్టర్లు గా ప్రకాష్, సన్నలింగప్ప లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో మడకశిర నియోజకవర్గం అభివృద్ధిని విస్మరించారని ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మడకశిర నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. త్వరలోనే మడకశిర సమీపంలో రక్షణ పరికరాల పరిశ్రమ, సోలార్ పార్క్, జాతీయ రహదారులు, రిజర్వాయర్లు, గార్మెంట్స్ పరిశ్రమ,వక్క మార్కెట్ వంటి తదితర అభివృద్ధి పనులతో మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.అలాగే మడకశిర పట్టణ సమీపంలో కుంచిటి వక్కలిగ సోదరులు నిర్మిస్తున్న కళ్యాణ మంటపానికి తన వంతు సాయంగా 5 లక్షల రూపాయలు విరాళం ప్రకటిస్తున్నానని ఎంఎల్ఏ ఎంఎస్ రాజు అన్నారు. అదేవిధంగా మడకశిర పట్టణ కేంద్రంలో వక్కలిగ సోదరుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన కెంపేగౌడ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సిఈఓ రాజన్న,భోజన్న , మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి, తెదేపా మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్ప,దాసిరెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,కెఎన్ పల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జి బాలేపల్లి రాజు, లాయర్ శివకుమార్, షబ్బీర్, రాజేంద్ర,చిత్రశేఖర్, భోజరాజు, నజీర్, క్రిష్టప్ప, గంగాధర్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కంద లో సూపరి పాలన తొలి అడుగు



స్కంద కాలనీలో తొలి అడుగు కరపత్రాలు అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,జులై 28 ప్రభాతవార్త :**

అనంత రూరల్ మండలం రాచనపల్లి,గ్రామపంచాయతీ స్కంద కాలనీ లో టిడిపి నాయకులు సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి కాలనీలోని ఇంటింటికి వెళ్లి తొలి అడుగు కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు రాచనపల్లి గ్రామపంచాయతీలోని స్కంద కాలనీలో సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి తొలి అడుగు కరపత్రాలను అందజేసి ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దెల మంజునాథ్, యాదవ సాధికార సమితి అధ్యక్షులు బిల్లా నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, టిడిపి నాయకులు వీరేష్,రాజా, వెంకటరాముడు, కుమ్మర కిష్ట దస్తగిరి, పవన్,గణేష్, రాంప్రసాద్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టోర్ డీలర్ కుల్లాయి బాబును పరామర్శించిన టిడిపి నాయకులు



స్టోర్ డీలర్ కుల్లాయి బాబును పరామర్శిస్తున్న టిడిపి నాయకులు.

**అనంతపురం రూరల్, జులై 28 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ రాచానపల్లి గ్రామ పంచాయతీ సిండికేట్ నగర్ కు చెందిన స్టోర్ డీలర్ కుల్లాయి బాబు అనారోగ్యంతో శ్రీనివాస్ హాస్పిటల్లో చేరి ఆపరేషన్, చేయించు కోవడంతో ఆపరేషన్ చేసిన విషయాన్ని కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, రాప్తాడు నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఉరవకొండ ఆంజనేయులు, రాప్తాడు నియోజకవ్గర్గనూర్ భాష, దూదేకుల సంఘం సాధికార సమితి అధ్యక్షులు అల్లీపిర, కురవ సంఘం రూరల్ మండల అధ్యక్షులు బండి ఈశ్వరయ్య, టీడీపీ నాయకులు కురుబ రామాంజనేయులు, ఈశ్వర్ రెడ్డి, ఓబులేసు, మల్లికార్జున, హాస్పిటల్ కివెళ్లి పరామర్శించారు

## ఇటుకలపల్లి మాజీ ఎంపీటీసీ గంజి శ్రీరాములు గుండెపోటుతో మృతి

-నివాళులర్పించిన పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకులు



గంజి శ్రీరాముల మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జులై 28 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం ఇటికలపల్లి గ్రామపంచాయతీకి చెందిన మాజీ ఎంపీటీసీ గంజి శ్రీరాములు గుండెపోటుతో మరణించడంతో మండల, స్థానిక, నాయకుల ద్వారా తెలుసుకున్న ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ రూరల్ మండలం కన్వీనర్ జింకా సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్,క్లస్టర్ ఇంచార్జ్,మురళీమోహన్ , మండల,ఇటుకలపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి మృతుని నివాసానికి వెళ్లి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకండి, మీకు తెలుగుదేశం పార్టీ, పరిటాల కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి షేక్షావల్లి నాయుడు వెంకట్ రాముడు, మాధవయ్య రాజేంద్ర, అక్కులప్పా ,చిన్న రాజు నాగేంద్ర, చిన్న కృష్ణ , అనిల్ ,రాము మారుతి, పెద్దన్న,ఓబులపతి, పాల్గొన్నారు

## ఆవులను బహిరంగ ప్రదేశాల్లోకి వదిలితే చర్యలు

**గుంతకల్లు, జూలై 28 ప్రభాతవార్త**

ఆవులను బహిరంగ ప్రదేశాల్లోకి వదిలితే యజమానులపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహమ్మద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ఆవులు తిరగడం వలన ట్రాఫిక్ అంతరాయంతో పాటు, ప్రమాదాలు జరిగే అవకాశం వుందని పేర్కొన్నారు. 7 రోజుల గడువులోగా యజమానులు తమ ఆవులను ఇళ్ల వద్దకు తరలించకపోతే వాటిని గో సంరక్షణశాలకు తరలిస్తామని హెచ్చరించారు. పలువురు కౌన్సిలర్లు, ప్రజల ఫిర్యాదుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమీషనర్ తెలిపారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపులో వేగం పెంచిన ఆర్డీవో.

కోర్టు స్టే కోసం పరుగులు తీస్తున్న బడా బాబులు .?



అక్రమ కట్టడ నిర్మాణాలను జెసిబి లతో తొలగిస్తున్న దృశ్యం



**కొత్తచెరువు జూలై 27 ప్రభాతవార్త.**

కొత్తచెరువు మండల కేంద్రంలో ఆర్ అండ్ బి స్థలాల్లో అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశాల మేరకు పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ ఆధ్వర్యంలో వేగవంతం గా జరుగుతున్నాయి. ముఖ్యంగా నాలుగు రోడ్ల కూడలి ఆర్ అండ్ బి స్థలాల్లో ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు ఒక ప్రాముఖ్యతను సంతరించుకుంది. ధర్మవరం పుట్టపర్తి , కొత్తచెరువుపెనుగొండ ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న ఆక్రమణల తొలగింపు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నాలుగు రోడ్ల కూడలి లో ఉన్న సూర్య కాంప్లెక్స్ వ్యాపార సముదాయం నుండి పోలీస్ స్టేషన్ వరకు, కూడలి నుండి ధర్మవరం రహదారిపై కి వచ్చిన దుకాణ సముదాయాలను అధికారులు తొలగించే క్రమంలో ఆ భవన సముదాయాల యజమానులు కొంతమంది నిలుపుదల కోరుతూ విన్నవించు కున్నప్పటికీ అధికారులు ససేమిరా అనడంతో పలువురు ఆక్రమణదారులు కోర్టు స్టే తెచ్చుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీ భగవాన్ సత్యసాయిబాబా శత జయంతోత్స వాలు సమీపిస్తున్న తరుణంలో వీలైనంత త్వరగా రహదారులు ప్రక్షాళన కార్యక్రమం పూర్తి చేయాలన్న పట్టుదలతో ఆర్డీవో సువర్ణ ఆధ్వర్యంలో అధికారులు ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ముమ్మరం చేశారు ఇప్పటికే. రెండు రోజులు పాటు ఉదయం 10 గంటలకే అక్రమ నిర్మాణాల తొలగింపు పనులు ప్రారంభమై అర్ధరాత్రి 12 గంటలు సమయం వరకు జెసిబి ల సహాయంతో అక్రమ నిర్మాణాలు తొలగింపు ప్రక్రియలో వేగవంతంగా కొనసాగిస్తున్నారు . దీర్ఘకాలికంగా ఉన్న రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంలో ఆ అధికారి చొరవ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయితే కొత్తచెరువుకు ఒక నూతన శోభ సంతరించు కుంటుందని గ్రామ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తయితే కొత్తచెరువు పట్టణానికి నూతన శోభ సంతరించుకుంటుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా నూతన డిఐఈఓగా ఎన్ చెన్నకేశవ ప్రసాద్

**కొత్తచెరువు జూలై 27 ప్రభాతవార్త.**



ఎన్. చెన్నకేశవ ప్రసాద్ ను కలసిన కరెస్పాండెంట్ హేమావతి, ప్రిన్సిపాల్స్

రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఉత్తర్వులు మేరకు శ్రీ సత్యసాయి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిక (డి ఐ ఈ ఓ) ఎన్ చెన్నకేశవ ప్రసాద్ ను నియమించడం జరిగింది ఆయన తనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ డిఐఈఓ (ఎఫ్ ఎ సి) బదిలీ చేయడం జరిగింది ఇక్కడ పనిచేస్తున్న డి ఐ ఈ ఓ సయ్యద్ మోలా తన సొంత జిల్లా చిత్తూరు బి ఎస్ కే ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గా వెళ్లడం జరిగింది విశ్వసనీయ సమాచారం మేరకు సత్యసాయి జిల్లా ఇంచార్జ్ నూతన డిఐఈ ఓ ఎం చెన్నకేశవ ప్రసాద్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది ఆయన గతంలో రెండు సంవత్సరాలు ఇంటర్మీడియట్ పరీక్షల విభాగం లో ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించిన అనుభవం ఉంది. నూతన డిఐఈఓ ఎం చెన్నకేశవ ప్రసాద్ ను శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు శ్రీ సాయి తేజ ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఏ . హేమ సతీష్ ,ప్రిన్సిపాల్ వెంకటేష్ మరి కొంతమంది ప్రిన్సిపల్స్ సోమవారం కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన ను మర్యాద పూర్వకంగా కలసి పూల బొకే అందజేసి దుశ్శాలువాలతో సత్కరించారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండండి



బస్సులో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**బత్తలపల్లి,జులై 28 ప్రభాతవార్త**

ప్రయాణాలు చేసే సమయంలో విలువైన వస్తువులు అపహరణకు గురవుతుంటాయని, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి తమ విలువైన వస్తువులను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ బత్తలపల్లి పోలీస్ సిబ్బంది బస్సులలో ప్రయాణికులకు అవగాహన కల్పించారు.సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని నాలుగు రోడ్లకూడలిలో ధర్మవరం రూరల్ సిఐ ప్రభాకర్,ఎస్సై సోమశేఖర్ ఆదేశాల మేరకు బత్తలపల్లి ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ ఓబులేసు, కానిస్టేబుల్స్ లింగమయ్య, నాగార్జున,తదితరులు బస్సుల కోసం వేచి చూస్తున్న మహిళలు, ప్రయాణికులు తమ బ్యాగులలో ఉంచుకున్న విలువైన వస్తువులు,సెల్ ఫోన్ తదితర వాటిని అపరిచితవ్యక్తులు ఏమార్చి చోరీలకు పాల్పడతారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆపద సమయాలు,అత్యవసర పరిస్థితులలో డయల్ 100,108, దిశ యాప్,ఎస్ఓఎస్, ధర్మవరం రూరల్ సీఐ 9440796832, బత్తలపల్లి ఎస్సై 9440796833 ఫోన్ నెంబర్లకు ఎల్లప్పుడు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చునన్నారు. నేరం జరిగిన తరువాత బాధపడటం కంటే నేరం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు తెలియజేశారు.

## భక్తి శ్రద్ధలతో నాగులచవితి



పుట్టలోకి పాలుపోసి పూజలు చేస్తున్న భక్తులు

**ధర్మవరం,జూలై 28 (ప్రభాతవార్త)**

శ్రావణ శుద్ధ చతుర్తి కావడంతో సోమవారం నాగులచవితి వేడుకలను భక్తులు భక్తి. శ్రద్ధలతో జరుపుకున్నారు. భక్తులు ఉపవాసంతో నాగుల పుట్ట వద్దకు వెళ్లి ప్రత్యేకపూజలు నిర్వహించి పుట్టలోకి పాలు పోశారు. నూలుతో చేసిన దారాన్ని పుట్టకు చుట్టి తరువాత ఇంటి సభ్యులుచేతికి రక్షలాగాకడతారు. ఇలానియమ నిష్టలతో ఆచరించిన వారికి సర్వదోషాలు తొలగి సంతాన ప్రాప్తి కలువుతుందని భక్తుల నమ్మకం. అదేవిధంగా షిర్డీసాయిబాబా ఆలయంలో శివునికి అర్చకులు ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు.అనంతరంశివుని నాగ అలంకరణలో అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నది.

## మేము మీ సమస్య విన్నాం... పరిష్కారం చూపిస్తాం: పరిటాల శ్రీరామ్

4 వార్డులలో గ్రీవెన్స్ కార్యక్రమం...పెద్ద ఎత్తున వచ్చిన అర్జీలు



ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరిస్తున్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం,జూలై 28(ప్రభాతవార్త)**

ప్రజలు తమ వద్దకు వచ్చి చెప్పిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో మూడవ రోజు మీ సమస్యమా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. 37వ వార్డులోని మారుతీనగర్ పార్క్, 38వ వార్డు కొత్తపేట రైల్వే స్కూల్ వద్ద, 39వ వార్డు రాంనగర్ సచివాలయం వద్ద, 40వ వార్డు తారకరామాపురం డిగ్రీ కళాశాల వద్ద గ్రీవెన్స్ నిర్వహించారు. 39వ వార్డు మినహా మిగిలిన మూడు చోట్ల పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ, మున్సిపల్, సచివాలయం సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వికలాంగులు తమ సమస్య చెప్పుకునేందుకు రాగా.. శ్రీరామ్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అర్జీలు తీసుకున్నారు. వారి సమస్య ఏంటన్నది తెలుసుకుని.. దీనిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఇళ్లు, ఇళ్ల పట్టాలు, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ సమస్యలు, సంక్షేమ పథకాలు సాంకేతిక కారణాలతో అందని అర్జీలు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని.. అందులో సాధ్యమైనవి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు కావాలని చాలా మంది అడుగుతున్నారని.. ఇప్పటికే వీటికి సంబంధించిన కసరత్తు కూడా పూర్తైందన్నారు. త్వరలోనే వారికి పింఛన్లు, రేషన్ కార్డులు వస్తాయన్నారు. వీటికి అనుబంధంగా ఉన్న పథకాలు కూడా వస్తాయన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇస్తాయని, ఇళ్ల నిర్మాణం కూడా జరుగుతుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి హాకీ జట్టుకు ధర్మవరం క్రీడాకారుడు ఎంపిక

**ధర్మవరం,జూలై 28(ప్రభాతవార్త)**



ఫజులుద్దీన్

హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ నుంచి ఆగస్టు 8వ తేదీ వరకు చెన్నైలో జరుగుతున్న 15 వజాతీయస్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రజట్టుకు ధర్మవరంక్రీడాకారుడు ఫజులుద్దీన్ ఎంపికైనట్టుహాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు బంధనాధ సూర్యప్రకాశ్ తెలిపారు. ధర్మవరం క్రీడాకారుడు ఫజులుద్దీన్ ఈ ఏడాది మదనపల్లిలో జనవరిలో జరిగిన హాకీ జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన క్రీడాకారుడిని హాకీ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు బీవీ శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెంగో పాల్,ఉడుముల రామచంద్ర, గౌరీప్రసాద్, అస్లాం, ఊకారాఘవేంద్ర, కోశాదికారి అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవిందగౌడ్, చందు. జిల్లాస్పోర్ట్స్ అతారిటీ హాకీ, కోచ్ హస్సేన్, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్, అమునుద్దీన్,కిరణ్ ను అబినందించారు.

## పనులు నాణ్యతతో చేపట్టండి

- సిసి రోడ్లను పర్యవేక్షించిన ఎంపీడీవో,ఉప ఎంపీడీవో, ఏవో



టీచర్స్ కాలనీలో సిమెంటు రోడ్లను పరిశీలిస్తున్న అధికారులు

**బత్తలపల్లి, జులై 28 ప్రభాతవార్త**

ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులు ప్రజలకు ఉపయోగకరమైన, నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని ఎంపీడీవో నరసింహనాయుడు పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని టీచర్స్ కాలనీలో మండల గ్రాంటు, పంచాయతీ గ్రాంటుతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ్ పైపు డ్రైనేజీ పనులను ఎంపీడీవో నరసింహనాయుడు,ఉప ఎంపీడీవో కృష్ణప్ప, పరిపాలన అధికారి శ్రీనివాసులు,తాడిమర్రి ఉపఎమ్పిడిఓ రాజశేఖర్ నాయుడు తదితరులతో కలిసి పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులు కాంట్రాక్టర్లు స్వలాభానికి కాకుండా పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగకరమైన పనులను నాణ్యతతో చేపట్టినప్పుడే నాయకులను అధికారులను ఆదరిస్తారన్నారు. అంతకుమునకు సిమెంట్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన దారికి అడ్డంగా నున్న ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ స్తంభం ఉన్నాయని వాటిని తొలగించేలా చూడాలని కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వెను వెంటనే ట్రాన్స్ఫర్ ఏఈ శివయ్యను పిలిపించి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.వారి వెంట సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయికృప,ఉప సర్పంచ్ కోటి గోపీనాథ్,టిడిపి నాయకులు తాళ్లూరు సతీష్ కుమార్,తాళ్లూరు శ్రీనివాసులు, గోగుల రాజు,కుమ్మర శివయ్య,జాంపుల వెంకటరాముడు, ముత్తులూరు రామకృష్ణ, ప్రకాష్ తదితరులున్నారు.

## భర్త,అత్తలపై కేసు నమోదు

**ధర్మవరం,జూలై 28(ప్రభాతవార్త)**

పట్టణంలో అత్తింటి వేధింపులు భరించలేక భర్త, అత్తల పై పోలీసులకు ఫిర్యాదు చేసింది ఓ వివాహిత. ధర్మవరం టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.టూ టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపిన వివరాల మేరకు...ధర్మవరం పట్టణంలోని చంద్రబాబునగర్ కు చెందిన రామ్మూర్తినాయక్ ఎలక్ట్రీషియన్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రామ్మూర్తినాయక్ భార్య వడితే లక్ష్మీదేవి గృహిణి, వీరికి వివాహం అయినప్పటి నుంచి రామ్మూర్తినాయక్ తల్లి పార్వతి బాయి మాటలు విని శారీరకంగా, మానసికంగాతరచూ వేధింపులకు గురిచేశాడు. అదే విధంగా తరచు మద్యం తాగి, ఇతర అమ్మాయిలతో వివాహేతర సంబంధం కూడా పెట్టుకుని భార్యను అవమానించి విడాకులు ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేసేవాడు. ఈ విషయంపై పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టిన భర్త, అత్తలో ఎటువంటి మార్పురాకపోగా బార్యను పుట్టనిల్లులో వదిలిపెట్టి వచ్చాడు.. అయినా లక్ష్మీదేవి తన ఇద్దరు పిల్లలతో ధర్మవరంలోఉంటుంది. ఫోన్లో భార్యకు భర్త ఫోన్చేసి విడాకులు ఇవ్వాలని మరీ ఇబ్బందులు పెట్టి వేధిస్తున్నాడు. చివరికి సోమవారం భర్త రామ్మూర్తి నాయక్, అత్త పార్వతిభాయిపై లక్ష్మీదేవి పోలీసులకు పిర్యాదుచేసింది. ఆమె పిర్యాదు మేరకు భర్త, అత్తలపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

## నవోదయలో ప్రవేశ పరీక్షకి దరఖాస్తులు ఆహ్వానం.

జూలై 29వ తేదీ లోగ దరఖాస్తు చేసుకోవాలి

**కొత్తచెరువు జూలై 27 ప్రభాతవార్త.**

జవహర్ నవోదయ విద్యాలయంలో 2026 27 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప ఒక ప్రకటనలో తెలిపారు ఈ ప్రవేశ పరీక్ష సీబీఎస్సీ నిర్వహిస్తుంది వెబ్సైట్ లో జూలై29వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు.కావున సత్యసాయి జిల్లాలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈవో తెలిపారు.

# ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిన చంద్రబాబు

## - వైకాపా మండల కన్వీనర్ అశోక్‌వర్ధన్‌రెడ్డి

తనకల్లు, జూలై 28 ప్రభాతవార్త

ఎన్నికల ముందు చంద్రబాబు ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేశాడని వైకాపా మండల కన్వీనర్ అశోక్‌వర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వైకాపా కదిరి నియోజకవర్గం సమన్వయకర్త బిఎస్ మక్బూల్ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని బాలసముద్రం పంచాయతీ కొక్కంటి క్రాస్‌లోని సిబి కాలనీలో సోమవారం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు చేరాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. హామీలపై ప్రజలు స్పందిస్తూ ఏడాది పాలనలో ఒక్కటంటే ఒక్కటి అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి, రైతులు, వ్యవసాయ కూలీలను అపద్ధపు హామీలతో చంద్రబాబు మోసం చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు పూల నిర్మల, పూల శంకర, మండల కో కన్వీనర్ ముస్తఫా, మాజీ ఎంపిపి లక్ష్మినారాయణమ్మ, మాజీ అగ్రి బోర్డ్ చైర్మన్ కొండా, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మమ్మ, మల్లికార్జున, ఎం. లక్ష్మీపతి, అబ్దుల్ రసూల్, గోరంట్ల కుళ్లాయప్ప, ఇక్బాల్, బాబాన్, కమలాకర, కొట్టి శ్రీరాములు, ఎస్.సాబీర్, ఎస్. అమీర్, తనకంటి చంద్ర, కమలాకర, కె.తహీర్, రెడ్డి పీ రా, జన జాగృతి సుధాకర్, బాబు, గౌస్ పీరా, రమేష్ నాయక్, రమణ, రెడ్డప్పరెడ్డి, ఖాద ర్వలి, డి.కొండయ్య, షబ్బీర్, నరసింహులు, వెంకట రమణ, గొర్ల జనార్దన్‌రెడ్డి, బయ్యారెడ్డి, ఎంపి టిసి హిమాదర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, సూర్యనారాయణ, దేశాయ్ సంజీవరెడ్డి, హరినాథ్‌రెడ్డి, హనీప్, ప్రకాష్, సూర్యనా రాయణ, రెడ్డప్ప రెడ్డి, పి.రమణారెడ్డి, నరేంద్ర, నర సింహులు, బాబ్జాన్, జగదీష్, రమణ సానే, రమణరెడ్డి, రాజారెడ్డి, వి ద్యాసాగర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.



రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోపై ప్రజలకు వివరిస్తున్న వైకాపా నాయకులు

# పి4 నుండి ఉపాధ్యాయులను మినహాయించండి : ఎస్ టి యు

నంబులపూలకుంట, జూలై 27 ప్రభాతవార్త

పేదలను పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన పీ4 పథకం నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గుర్తించిన పేద కుటుంబాలను బంగారు కుటుంబాలని పేరు పెడుతూ ఆ కుటుంబాలను సంపన్న వర్గాల వారు దత్తత తీసుకొని వారికి ఆర్థిక తోడ్పాటును అందిస్తూ, పిల్లల చదువులు, వాటికయ్యే ఖర్చులు, కుటుంబ పోషణ అందిస్తూ మార్గదర్శకులుగా ఉండాలని ఇందులో ఉపాధ్యాయులు కూడా భాగస్వాములుగా నమోదు చేసుకోవాలనడం అన్యాయం అన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు ఐదు కుటుంబాలను, ప్రతి ఉపాధ్యాయుడు రెండు కుటుంబాలను దత్తత తీసుకొని మార్గదర్శకులుగా నమోదు చేసుకోవాలని బలవంతం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. ఈ పథకం ఉద్యోగులకు ఐచ్ఛికం చేయాలి తప్ప బలవంతంగా రుద్ద కూడదని పేర్కొన్నారు. సంపన్న కుటుంబాల వారు పేదలను దత్తత తీసుకోవడం చూశాం కానీ జీతం మీద ఆధారపడి జీవించే చిరు ఉద్యోగులకు అం తస్థాయి ఎక్కడిదని ప్రశ్నిస్తున్నారు. తక్షణం ఈ పథకం నుండి ఉపాధ్యాయ మినహా యింపు ఇవ్వాలని లేని పక్షంలో ఈ పథకాన్ని బహిష్కరించి ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికే బోధనేతర పనులతో సతమతమవుతున్న ఉపాధ్యా యులను బోధనకు మాత్రమే పరిమి తం చేయాలని, గత నాలుగు సంవత్సరాలుగా జీతంలో పెరుగుదల లేక, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ ఒకవైపు పిల్లల చదువులు మరోవైపు కుటుంబ భారంతో సతమతమ వుతున్న ఉపాధ్యాయులకు తక్షణం పిఆర్సి కమిటీని నియమించి, 30మధ్య ంతర భృతి, పెండింగ్ డిఏలను ప్రకటించి ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.



హరిప్రసాద్ రెడ్డి

## పేదరిక నిర్మూలన ప్రభుత్వం లక్ష్యం

నంబులపూలకుంట, జూలై 27 ప్రభాతవార్త

మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పేదరికం నిర్మూలించాలి అందుకోసం రాష్ట్రంలో పేదరిక నిర్మూలన భాగంగా పీ 4 కార్యక్రమం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టాడని మండల సీనియర్ నాయకుడు పాలగిరి మోల పేర్కొన్నారు. గ్రామంలో నిరుపేదలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దేందుకు వారి సహాయక సహకారాలు అందించే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.

## పంటల సాగుపై రైతులకు అవగాహన

ఓబుళదేవరచెరువు, జూలై 28, ప్రభాతవార్త : మండలంలోని కొండకమర్ల రైతు సేవా కేంద్రంలో సోమవారం డిఆర్సీ వ్యవసాయ అధికారి చైతన్య పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులుపై రైతులకు అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో డిఆర్సీ చైతన్యతో పాటు డిఏఏటి కో ఆర్డినేటర్ రామసుబ్బయ్య, మండల ఏఓ ఇలి యాజ్ అహమ్మద్‌లు పాల్గొని ఏ పంటలు ఏ సమయంలో సాగు చేయాలని, చీడ పీడల నివారణ, భూసార పరీక్షలు, ఎరువుల వాడకం తదితర అంశాలపై క్షున్నంగా రైతులకు తెలియచేశారు. అనంతరం పంట పొలాలను సందర్శించి తగు సూచనలు చేశారు. సమావేశంలో సేవా కేంద్రం సిబ్బంది రాఘవేంద్ర, ఆంజనేయులు నాయక్, రైతులు జాకీర్ అహ్మద్, బాలక్రిష్ణారెడ్డి, ఇర్షాద్, షానవాజ్, సంగాల శ్రీనివాసులు, బాలజీ, సురేష్‌లు పాల్గొన్నారు.



పంట సాగుపై రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ అధికారులు

## మాజీ మున్సిపల్ చైర్మెన్ క్వారీలో విజిలెన్స్ అధికారుల సోదాలు

కదిరి, జూలై 28, ప్రభాతవార్త : మాజీ మున్సిపల్ చైర్మెన్ రమేష్‌రెడ్డి క్వారీలో సోమవారం విజిలెన్స్, మైన్స్, సర్వే, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు సోదాలు నిర్వహించారు. క్వారీలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్వారీ నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు రావడంతోనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు విజిలెన్స్ సిఐ జమాల్ బాష తెలిపారు. అధికారులు ఐదు గంటల పాటు నిర్వహించిన తనిఖీల్లో పలు అక్రమాలు బయటపడినట్లు విశ్వసనీయ సమాచారంగా ఉంది. గత ఏడు నెలల క్రితం మైన్స్ అధికారులు తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడంతో కోట్ల రూపాయలు అపరాధ రుసుం విధించారు. క్వారీ నిర్వాహకులు న్యాయస్థానాన్ని ఆశ్రయించి అనుమతులు పొంది 15 రోజుల నుండి పనులు ప్రారంభించారు. మళ్లీ పాతపద్ధతిలోనే అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదు అందడంతో అధికారులు తనిఖీలు నిర్వహించారు. అధికారుల బృందం తనిఖీలకు వచ్చారన్న విషయం తెలియడంతో వైసిపి నేతలు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. క్వారీలో జరుగుతున్న అక్రమాలను పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదికలను ఉన్నత అధికారులకు అందచేసి అధికారుల వారి మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.



క్వారీలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి - ఏఐటీయుసి డిమాండ్

కదిరి, జూలై 28, ప్రభాతవార్త : ఏపిఎస్‌ఆర్టీసిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయుసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎన్జీఓ హోంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిపిటిడి ఔట్ సోర్సింగ్ అసోషియేషియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ...ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు యాజమాన్యం నిర్ణయించిన జీతం మేరకు కార్మికులకు కాంట్రాక్టర్లు ఇవ్వటం లేదన్నారు. ఇచ్చే వేతనాల్లో భారీ వ్యత్యాసలు ఉన్నాయని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్‌లు క్రమంగా కాంట్రాక్టర్లు కట్టేవిధంగా చర్యలు తీసుకుని కట్టని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు నబీరసూల్, ఏపిజేఏసి అమరావతి కార్యదర్శి జివైపి రావు, జిల్లా జాయింట్ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఏఐటీయుసి నాయకులు

## బళ్లారి జిల్లాలో 5401 మంది రైతులకు రూ. 9.12 కోట్ల పంట బీమా చెల్లింపు జిల్లా వ్యవసాయ జేడీ సోమసుందర్

బళ్లారి, జూలై 28 (ప్రభాతవార్త): వ్యవసాయ శాఖ ద్వారా 202425 సంవత్సరానికి కర్ణాటక రైతు సురక్ష ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద బళ్లారి జిల్లాలోని 5401 మంది రైతుల ఖాతాలకు మొత్తం రూ. 9.12 కోట్లు చెల్లించినట్లు,ప్రస్తుత సంవత్సరం కూడా రైతులు తమ పంటలకు బీమా చేయాలని వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ సోమ సుందర్ తెలిపారు. 202425 వర్షాకాలం కోసం కర్ణాటక రైతు సురక్ష ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద నమోదు చేసుకున్న 5,401 మంది రైతులకు బీమా కంపెనీతో మొత్తం రూ. 9.12 కోట్లు చెల్లింపులు జరిగినట్లు చెప్పారు. తాలూకా వారీగా సమాచారం: బళ్లారి తాలూకాలో 1077 మంది రైతులకు రూ.2.52 కోట్లు, కురుగోడు తాలూకాలో 404 మంది రైతులకు రూ.0.62 కోట్లు, కాంప్లి తాలూకాలో 1854 మంది రైతులకు రూ.3.58 కోట్లు, సండూరులో 689 మంది రైతులకు రూ.0.16 కోట్లు, సిరుగుప్ప తాలూకాలో 1377 మంది రైతులకు రూ.2.24 కోట్లు చెల్లించారు. 2025 26 పంటలకు కూడా రైతులు పంట బీమా పొందాలని జేడీ విజ్ఞప్తి చేశారు. పొద్దుతిరుగుడు, జొన్న, పత్తి, ఉల్లిపాయ, ఎర్ర మిరప, జొన్న మరియు మొక్కజొన్న పంటలకు చివరి తేదీ జూలై 31 మరియు జొన్న, వేరుశనగ, వరి, రాగి మరియు బక్వీట్ వంటి ఇతర పంటలకు ఆగస్టు 16 చివరి తేదీ అని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని రైతులు పంట బీమా కోసం ఏదైనా స్థానిక బ్యాంకు, ప్రజా సేవా కేంద్రం మరియు గ్రామ పంచాయతీలో కొత్తగా పనిచేస్తున్న గ్రామ్ వన్ సేవా కేంద్రాలను సంప్రదించడం ద్వారా నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం, రైతులు సమీపంలోని రైతు సంపర్క్ కేంద్రం, వ్యవసాయ సహాయ డైరెక్టర్ కార్యాలయం మరియు వ్యవసాయ సంయుక్త డైరెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని వివరించారు.

## శ్రీచౌడేశ్వరి అమ్మవారి రథోత్సవానికి రూ.2.25 లక్షలు విరాళం



విరాళం అందచేస్తున్న దృశ్యం



విరాళం అందచేసిన వారిని సన్మానించిన దృశ్యం

అమడగూరు, జూలై 28 ప్రభాతవార్త

అమడగూరులో వెలసిన శ్రీచౌడేశ్వరి అమ్మవారి రథోత్సవానికి మండలంలోని చీకిరేవులపల్లి పంచాయతీ గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు దేగాని నారాయణరెడ్డి కుటుంబసభ్యులు సోమవారం 2.25 లక్షల రూపాయల విరాళాన్ని అందచేశారు. ఇందులో భాగంగా దేగాని నారాయణరెడ్డి కుమారులు, కోడళ్ళు దేగాని మారప్పరెడ్డి, రెడ్డమ్మ, దేగాని శేఖర్‌రెడ్డి దంపతులు, దేగాని జయరామిరెడ్డి, రాధ కుటుంబసభ్యులు సందీప్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, దేగాని కుటుంబ సభ్యులు స్థానిక శ్రీచౌడేశ్వరి దేవాలయంలో అమ్మవారి సమక్షంలో మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, చీకిరేవులపల్లి గ్రామ సర్పంచు సురేందర్‌రెడ్డి, టిడిపి మాజీ కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో 2.25 లక్షల రూపాయల చెక్కును అందచేశారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేగాని నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు ఇలాంటి మరెన్నో శుభకార్యాలకు దేవాలయాలకు విరాళాలు అందచేస్తూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ వారి కుటుంబ సభ్యుల సహకారంతో మరిన్ని సహాయ సహకారాలు అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శీతిరెడ్డిపల్లి రామిరెడ్డి, మంజునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పి 4 కార్యక్రమాన్ని ఉపాధ్యాయుల మీద రుద్దడం అన్యాయం

అనంతపురం న్యూటౌన్, జూలై 28 ప్రభాతవార్త పి 4 కార్యక్రమాన్ని ఉపాధ్యాయుల మీద రుద్దడం మంచిది కాదని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం దాటినా కూడా వారు ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితి చేయాలి తప్ప, బోధనేతర కార్యక్రమాలు ఎక్కువ చేసి ప్రభుత్వ బడులలో చదువు తున్న బడుగు, బలహీన వర్గాల పిల్లల కు బోధన కుంటు పడే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు చేయడం మంచిది కాదన్నారు. అలాగే విద్యేతర కార్యక్రమాలైన ఆన్ లైన్ పనులు చాలా ఇబ్బంది కలిగిస్తున్నాయని,వాటి కోసం ప్రతి ఉన్నత పాఠశాల లో బోధనేతర సిబ్బందిని తప్పక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశక్తి ప్రోగ్రాం ఉపాధ్యాయుల పై భారం పడుతుందని, ప్రభుత్వం బడి పని వేళల తర్వాత నిర్వహించాలని చెప్పడం సరి కాదని, ఈ కార్యక్రమాన్ని తక్షణమే విరమింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలి ..ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి

అనంతపురం న్యూటౌన్, జూలై 28 ప్రభాతవార్త జూన్ నెల 15వ తేది నాటికే ఉపాధ్యాయుల పదోన్నతులు మరియు బదిలీలు ముగిసినా, నెల ముగింపు వచ్చినా ఇంతవరకు పొజిషన్ ఐడీలు క్రియేట్ కానందున రాష్ట్రంలో దాదాపు 60 వేలమంది ఉపాధ్యాయులకు జీతాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, కావున వెంటనే ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించుటకు అవసరమైన పొజిషన్ ఐడీలు క్రియేట్ చేసి జూన్ మరియు జూలై నెల వేతనాలు ఆగస్టు ఒకటవ తారీఖున చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..అదేవిధంగా పి 4 బాధ్యతలను ఉపాధ్యాయులకు తప్పించి, ఉపాధ్యాయులను కేవలం బోధనకే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. పన్నెండవ పిఆర్సీని వెంటనే నియమించాలని, ఒకవేళ పిఆర్సీ కమిషన్ ఆలస్యమైతే 30 మధ్యంతర భృతి ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న మూడు డిఏలు దసరా పండుగకు ఇవ్వాలని, ఉపాధ్యాయ మరియు ఉద్యోగులకు 11వ పిఆర్సీ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం విజయవంతం కావాలి

## - మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తాడిపత్రిటౌన్, జూలై 28 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించినట్లు రూపాయి డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలోని మాజీ మంత్రి పెద్దిరెడ్డి నివాసంలో రూపాయి డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం వేగవంతం చేయాలని సూచిం చిన ట్లు తెలిపారు. అంతేకాకు ండా జిల్లాలోని ఇతర నియో జకవర్గాల్లో కూడా ఈ కార్యక్ర మంలో తనని పాల్గొనాలని సూచించినట్లు రూపాయి డాక్ట ర్ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనలతో తాను పార్టీ కార్యక్రమాల్లో తరచూ పాల్గొనేలా కార్యాచరణ రూపొందిం చుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన అనిల్ కుమార్‌రెడ్డి

## బంగారు కుటుంబం - మార్గదర్శిపై వార్డు సభ

తాడిపత్రిటౌన్, జూలై 28 ప్రభాతవార్త

రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "బంగారు కుటుంబం - మార్గదర్శి" వార్డుసభ పి4 కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మునిసిపల్ చైర్‌పైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 34వ వార్డు నందలపాడులో షిలోహు చర్చి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌చార్జ్ పావురాల శీనయ్య మాట్లాడుతూ రాబోవు ఐదు సంవత్సరాల్లో మన రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించే ముఖ్య ఉద్దేశంతో ప్రతి వార్డులోని అత్యంత పేదవారిలో దిగువ నుండి 20 శాతం కుటుంబాలను ఎంపిక చేసుకుని వారిని వార్డులో ఆర్థికంగా ఉత్తమ స్థితిలో వున్న ఎగువ నుండి 10 శాతం మంది దత్తత తీసుకునే విధంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలియచేశారు. ఇందుకు వార్డులోని ప్రజలందరూ సహకరించి, కూటమి ప్రభుత్వ సంపూర్ణ పేదరిక నిర్మూలన లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో 270 బూత్ ఇన్‌చార్జ్ సూరి, నోడల్ ఆఫీసర్ మహమ్మద్‌షకీర్, సచివాలయం అడ్మిన్ అశోక్‌మిత్ర, భయ్యన్న. కిరణ్. రంగస్వామి. భార్గవ్. జ్యోతి. అరుణ. వీరనారాయణమ్మ. వరలక్ష్మి. వార్డు ప్రజలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న యూనిట్ ఇన్‌చార్జ్ పావురాల శీనయ్య

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జూలై 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి సోమవారం తిరుపతిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో పలు విషయాలపై చర్చించి నట్లు తెలియవచ్చింది. పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని కలిసిన వారిలో వైసిపి నాయకుడు ఆలూరు రామేశ్వరరెడ్డి వున్నారు.



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో రమేష్‌రెడ్డి

## 31లోపు పంటల బీమా చేయించుకోండి

యల్లనూరు, జూలై 28 ప్రభాతవార్త

ఈ నెల 31లోపు పంటల బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.మధుకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ పంట ఆధారిత బీమా గడువు ఈ నెల 31 వరకు వుందన్నారు. కావునా చీనీ, అరటి, దానిమ్మ, వేరుశనగ సాగుచేసిన రైతులు బీమా ప్రీమియం చెల్లించి నమోదు చేయించుకోవాలన్నారు. పంట రుణం పొందిన రైతులు వారి బ్యాంకుల ద్వారా బీమాకు అప్లై చేసుకోవచ్చని, పంట రుణం పొందని రైతులు బ్యాంకు ద్వారా లేదా మీసేవ ద్వారా లేదా కంపెనీ ద్వారా నియమించబడిన వ్యక్తి ద్వారా బీమా ప్రీమియం చెల్లించవచ్చని ఆయన తెలియచేశారు.

## పైపులైన్‌కు మరమ్మతు పనులు

తాడిపత్రిటౌన్, జూలై 28 ప్రభాతవార్త

పట్టణంలోని 27వ వార్డు ఆసుపత్రిపాలెంలోని రాములు గుడి దగ్గర వున్న వాటర్ ట్యాంకు సంబంధించిన పైప్ లైన్‌కు వార్డు కౌన్సిలర్ రేష్మప ర్వీన్ సోమవారం మరమ్మతు పనులు చేయించారు. ప్రజలకు ఇబ్బంది కలగకూడదన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు పైపులైన్‌కు మరమ్మతు పనులు చేయించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



మరమ్మతులు చేస్తున్న దృశ్యం

## తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో వినాయకుని విగ్రహం ఏర్పాటు

యల్లనూరు, జూలై 28 ప్రభాతవార్త

యల్లనూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. తహశీల్దార్ రాము సొంత ఖర్చుతో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. ముందుగా వేదపండితులు శాస్త్రోక్తంగా వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వారికి వినాయకుని కరుణతో ఆయా పనులు సకాలంలో పూర్తి కావాలని, అలాగే కార్యాలయం ఆవరణలో ఆధ్యాత్మికశోభ సంతరించుకుని అందరిలో భక్తిభావం వెల్లివిరియాలన్న ఉద్దేశ్యంతో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన ట్లు తహశీల్దార్ రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజిత, విఆర్ఓలు మన్మథరెడ్డి, నరసింహులు, నాగమణి, సత్యనారాయణ., రేణుక, తదితరులు పాల్గొన్నారు.



వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న రూపాయి డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జూలై 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది ఒడ్డున వెలసి శ్రీసాలిగ్రామ వైద్య అభయ ఆంజనేయస్వామి ఆలయాన్ని సోమవారం రూపాయి డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి సతీస మేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ విశిష్టతను ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ దంపతు లను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందచేశారు. డాక్టర్ వెంట పెద్దపప్పూరు వైసిపి నాయకుడు గుత్తి వెంకటరాఘవేందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తలుపుల సుధాకర్‌గుప్తా, సముద్రాల సుధాకర్‌గుప్తా, రామనాథ స్వామి తదితరులు వున్నారు.



డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి దంపతులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

## ముగిసిన శిక్షణ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జూలై 28 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ ,పిజి కళాశాలలో ఇన్ఫోసిస్ కంపెనీ స్పాన్సర్ చేసే పదహైదు రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ కంపెనీ అఫర్ చేసినటువంటి ప్రీమియర్ బ్యాంకర్ కోర్స్ గురించి ట్రైనర్ యం.శ్రీకాంత్ విద్యార్థులకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి..మాట్లాడుతూ అవకాశాలు దొరికినప్పుడే మనం సద్వినియోగం చేసుకోవాలన్నారు. మనం టెక్నికల్ స్కిల్స్ తోపాటు ఇతర స్కిల్స్ పై పట్టు ఉన్నప్పుడే మనం స్థిరపడగలం అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ. మనం విజయం సాధించాలంటే మారుతున్న కాలానుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలను,కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లాల న్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ.శ్రీనాథ్, ప్లేస్‌మెంట్ అధికారి యస్ .సాయిరామ్ ,ఐసీటీ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాగాభరణ అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, జూలై 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామ లింగేశ్వ రస్వామి సోమవారం నాగాభ రణ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమా సం తొలి సోమవారం పురస్కరించుకుని ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు వెండిముఖ కవచంతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, చంద్రమోహన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీబుగ్గరావలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

## అమడుగూరు నూతన ట్రైనీ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ప్రదీప్‌రాజ్

అమడగూరు, జూలై 28 ప్రభాతవార్త

అమడుగూరు మండల నూతన ట్రైనీ ఎస్ఐగా డి.ప్రదీప్‌రాజ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పుత్తూరుకు చెందిన తాను 2024 బ్యాచ్‌లో ఎస్ఐగా ఎంపికయ్యానన్నారు. అనంతపురం జిల్లా పిటిఎస్ ఎస్‌పి కార్యాలయంలో ట్రైనింగ్ తీసుకుని పుట్టపర్తి జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు అమడుగూరుకు వచ్చినట్లు ఆయన తెలిపారు.



బాధ్యతలు చేపట్టిన ట్రైనీ ఎస్ఐ ప్రదీప్‌రాజ్

## పుప్పాలలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ

యాడికి, జూలై 28 ప్రభాతవార్త

యాడికి మండలం పుప్పాల గ్రామంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ రీకాల్ మేనిఫెస్టో చంద్రబాబు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుండి తమకు ఏ పథకాలు రాలేదని, జగన్ ప్రభుత్వంలో అన్ని పథకాలు అందేవని ప్రజలు జగన్‌ను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రసాద్, దేవేంద్ర, ఈశ్వర్‌రెడ్డి, నాగేంద్ర, వెంకటరాముడు, లక్ష్మిరంగారెడ్డి, గంగరాజు, ప్రభాకర్, సుధాకర్, యాడికి మండల సెక్రటరీ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న వైసిపి నేతలు

## అర్ధనారీశ్వరుని అలంకరణలో శ్రీచక్రభీమలింగేశ్వరుడు

పెద్దపప్పూరు, జూలై 28 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీ మలింగేశ్వ రస్వామి సోమవారం అర్ధనారీశ్వరుని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాసం తొలి సోమవారం పురస్కరించుకుని ఉదయం అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి తరలివచ్చి శ్రీఅశ్వత్థనారా యణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



**CHANGE OF NAME**

I, SREENIVASULU REDDY ALAMURI (old name) S/O Eswar Reddy Alamuru Residing at D.No 1-113, G.Kottala, Guntakal, Anantapur, AP 515803 I have changed my name from Sreenivasulu Reddy Alamuri (old name) to **SREENIVASULU REDDY ALAMURU** (new name) for all purposes.

పెనుకొండ నగర పంచాయతీ, శ్రీ సత్యసాయి జిల్లా

**"ఇ" ప్రొక్యూర్‌మెంట్ నోటీసు**

టెండరు నోటీసు నెం. 114 to 115/PKD/General Funds and & BPS-LRS Funds/E1 (1st Call) తేది : 30-07-2025

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తం |
|---|---|---|
| 1. E-Autos | 01 నెం. | రూ॥ 02.50 లక్షలు |
| 2. HDPE Pipe Line | 01 నెం. | రూ॥ 09.50 లక్షలు |

ఆన్‌లైన్‌లో షెడ్యులు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 30-07-2025
ఆన్‌లైన్‌లో షెడ్యులు డౌన్‌లోడింగ్ చివరి తేది : 14-08-2025
బిడ్ తెరిచే తేది : 14-08-2025
తదుపరి వివరములకు www.tender.apeprocurement.gov.in "ఇ"ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా : కమిషనరు, పెనుకొండ నగర పంచాయతీ,
ఫోన్ నెం : 8977769881.

సం /- వి.సతీష్‌కుమార్, కమిషనరు, పెనుకొండ నగర పంచాయతీ

04ATP28_04ATP28.qxd 28-07-2025 PM 11:22 Page 1



## పి జిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి - ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్

అనంతపురం కలెక్టరేట్ జులై 28 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 560 అర్జీలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ ఎస్ అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరిం చాలని ఆదేశిం చారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. గడువుతీరక ముందే సకాలంలో అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండ రాదన్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచా రణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్ప నిసరిగా పరిష్కరించాలన్నా రు. పెండింగ్ బియాండ్ ఎస్ ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుం డా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరిం చాల న్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్య వసాయ శాఖ అధికారి ఉమా మహేశ్వరమ్మ, డిఆర్డీఏ పిడి శైలజ, డిఎంహెచ్ఓ డా.ఈబి. దేవి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హౌసింగ్ పిడి శైలజ, డిటిసి వీర్రాజు, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎండబ్ల్యుఓ రామ సుబ్బారెడ్డి, డివిఈఓ వెంకటరమణ నాయక్, మైన్స్ డిడి ఆదినారాయణ, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, డిఈఓ ప్రసాద్ బాబు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎస్పి డిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగే శ్వరిదేవి, వసంతలత, రియా జుద్దీన్, పిజిఆర్ఎస్ తహసీ ల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.


ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

## హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో రెండు కేజీల బంగారం తారుమారు

### - ఇప్పటివరకు రికవరీ 100 గ్రాములు, 50 గ్రాములు అసలైనది 50 గ్రాములు నకిలీది డి.ఎస్.పి శ్రీనివాసరావు

అనంతపురం కలెక్టరేట్ జూలై 28 ప్రభాతవార్త

అనంతపురం నగరం లోని రామనగర్ ప్రాంతంలో ఉన్న హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో రెండు కేజీల బంగారం విలువ రెండు కోట్ల దాకా ఉంటుందని ఈ బంగారు ను బ్యాంకులో పనిచేస్తున్న బ్యాంక్ అప్రైజర్ వెంకటపల్లి సతీష్ కుమార్, మరో బ్యాంకులో పనిచేస్తున్న సీనియర్ అధికారి కలిసి బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారాన్ని తారుమారు చేశారని మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి నాలుగో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని డి.ఎస్.పి శ్రీనివాస్ చెప్పారు. సోమవారం నాలుగో పోలీస్ స్టేషన్లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలను వెల్లడించారు. రెండు కేజీల బంగారంలో ఇప్ప టికీ 50 గ్రాములు అసలైనది 50 గ్రాములు నకిలీది నిందితుల నుండి రికవరీ చేశామని ఆయన అన్నారు. మిగిలిన బంగారు నగలను రికవరీ చేయాల్సి ఉందని చెప్పారు. బ్యాంకులో తాకట్టు పెట్టడానికి వచ్చిన ప్రజల అవసరాల కోసం బంగారులోనూ తీసుకుంటారు. దాన్ని ఆసరాగా తీసుకున బంగారు నగలు తూకం వేసే అప్రైజర్ అదే బ్యాంకులో పనిచేస్తున్న సతీష్ కుమార్ ఇద్దరు కలసి గోల్డ్ తారుమారు చేసి గోల్డ్ పెట్టిన తర్వాత అవే నగల నకిలీ బంగారాన్ని బ్యా ంకు కవర్లో చేర్చి బంగారాన్ని బయటకు లాగి అనంతపురం నగరంలో ఉన్న కీర్తన ఫైనాన్సు లో తాకట్టు పెట్టి డబ్బులు తీసుకునే వారిని చెప్పారు. ఈ బంగారాన్ని తామరుచేసి సొమ్ము చేసుకునే వారిలో వెంకట సతీష్ కుమార్ (28) బోయ జయ రాములు (30) సాయి కృష్ణ (28) బోయ శ్రీనివాసులు (24) మీరు నలుగురు అనంతపురం నగరంలోని నివాసం ఉంటారని చెప్పారు. మరో ముద్దాయి పరారీలో ఉన్నాడని వారిని కూడా అదుపులో తీసుకుని మిగిలిన బంగారం మొత్తం రికవరీ అయ్యేలా చూస్తామని డిఎస్పి శ్రీనివాసరావు చెప్పారు. వీరి నలుగురిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ పం పమని డి.ఎస్.పి చెప్పారు. అయితే ఆ బ్యాంకులో బంగారు తాకట్టు పెట్టిన ప్రజలు బ్యాంకు కు వెళ్లి వారి బంగారాన్ని ఒకసారి సరిచూస ుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ పత్రికల సమావేశంలో సీఐ జగదీష్, ఎస్సై పి విజయ భాస్కర్ నాయుడు, కే రాంప్రసాద్ , మిగిలిన సిబ్బందికి జిల్లా ఎస్పీ పి జగదీష్ అభినందించారు.


మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు సిఐ,ఎస్ఐలు

## ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోండి

### - నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త సాకే శైలజానాథ్

శింగనమల జులై 28 ( ప్రభాతవార్త )

నియోజకవర్గంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలు జరుగుతున్న సంగతిని మీకు తెలియజేస్తున్నాము. ఉపాధి హామీ పథకంలో భాగంగా నియమించబడిన ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు, అధికార పార్టీ నాయకులు ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త సాకే శైలజానాథ్ అన్నారు. ఆయన సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ అన్ని ప్రాంతాలలో అధికార పార్టీ వ్యక్తులు ఉపాధి హామీ పథకం వారి దోపిడీకి మరియు అవినీతికి వనరులుగా మారాయని ఆరోపణలు వస్తున్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్లు రోడ్డు పైకి వచ్చి బాహాబాహీగా తన్నుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి అని అన్నారు. బుక్కరాయ సము ద్రం మండలంలో ఉపాధి హామీలోని వాటాలు చెల్లింపు లలో తేడాల వలన నాయ కులు రోడ్డుపైనే కొట్టుకున్న వైనాన్ని చూస్తున్నాం అని అంతేగాక జిల్లా మొత్తం ఇటువంటి అవినీతి చోటుచ సుకుందని వచ్చిన ఆరోపణ లను కూడా ఉన్నాయి. ఇప్పటికే పలు మార్లు ఈ విషయమై పత్రికాము ఖంగాను మరియు ఇతర మాధ్యమాల ద్వారా మీ దృష్టికి తీసుకువచ్చిన సంగతిని తమరికి తెలియజేస్తున్నామని అన్నారు. కావున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క విశిష్టతను, ఉపాధి హామీ కూలీల శ్రమను దోపిడీ చేస్తున్న వారిపై


జాయింట్ కలెక్టర్ తో మాట్లాడుతున్న సాకే శైలజానాథ్

## ప్రభుత్వ హాస్టళ్లకు పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులు,కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయండి

### - హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి
### - వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిరెడ్డి నరేంద్ర రెడ్డి

అనంతపురం సిటీ జులై 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వ హాస్టళ్లకు పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులు,కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిరెడ్డి నరేంద్ర రెడ్డి డిమాండ్ చేశారు.వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల సందర్శన కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని ప్రభుత్వ హాస్టల్ లలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిరెడ్డి నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పర్యటించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల న్నారు .రాష్ట్రంలో చాలా హాస్టల్లో ఈ రోజు రేపు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని వాటికి నిధులు కేటాయించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్చేశారు. చాలా హాస్టల్లో విద్యార్థులకు సరిపడ గదులు లేక ఒక్కొక్క రూమ్ లో 20 ,30 మంది విద్యార్థులు ఉంటున్న పరిస్థితి ఈ జిల్లాలో నెలకొందన్నారు. ధరలేమో ప్రస్తుతం ఆకాశాన్ని అంటుతున్నాయి కానీ విద్యార్థులకు ఇస్తున్న కాస్పోటిక్ ఛార్జీలు మాత్రం పెంచడం లేదన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం మెనూ ఏమో పెంచింది కానీ వాళ్లకు ఇస్తున్న మెస్ ఛార్జీలు పాత పద్ధతుల్లోనే ఇస్తే విద్యార్థులకు హాస్టల్ వార్డెన్లు నాణ్యమైన ఆహారాన్ని అందించలేరని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు.. జిల్లా విద్యాశాఖ అధికారులు వారంలో ఒకరోజు ప్రభుత్వ హాస్టల్లో సందర్శన చేసి బస చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వార్డెన్లు ప్రతి హాస్టల్లో స్థానికంగా ఉండాలని పేర్కొన్నారు. అమ్మాయిల హాస్టల్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ గురుకుల మోడల్ స్కూ ల్లో ఖాళీగా ఉన్న టీచర్ ,వంట మనిషి అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ స్టూడెంట్ యూని యన్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల సందర్శన కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు..ప్రభుత్వ హాస్టల విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సుల్తాన్ ఆదాం,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లెమీద నరసింహులు ఎస్సీ సెల్ నగర మహిళా అధ్యక్షురాలు సాకే చంద్ర కళ,తిప్పలూరి సుధీర్ రెడ్డి,విద్యార్థి విభాగము జిల్లా ప్రధాన కార్యదర్శి నిశాంత్ రెడ్డి,నవీన్,మన్ప్రీత్,నితిన్ తదితరులు పాల్గొన్నారు


విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దృశ్యం

## జిల్లా ఇన్చార్జ్ మంత్రి పార్ధసారథి పర్యటనను విజయవంతం చేద్దాం.

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూలై 28 ప్రభాతవార్త :

కళ్యాణదుర్గం ప్రాంతంలో సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ఈనెల 30వ తేదీ బుధవారం విచ్చేయు చున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పర్యటనను విజయవంతం చేయడానికి అధికారులు, పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.

సోమవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా వేదికలో ఏర్పాటుచేసిన టిడిపి నాయకులు,కార్యకర్తలు, అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి పట్టా మంజూరు చేయాలని, కనీసం ప్రతి మండలం నుంచి 2వేల మంది లబ్ధిదారులకు అంది ంచాలని లక్ష్యం పెట్టుకోవాలని అధికారులకు సూచించారు.. గ్రామాల్లో ఒక్కో కుటుం బానికి 3 సెం ట్ల చొప్పున, పట్టణంలో 2 సెంట్ల చొప్పున స్థలం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా ప్రభు త్వ స్థలం లేకపోతే స్థలం కొనుగోలు చేయాలంటే ఆ గ్రా మంలో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారో ముందుగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, అందుకు అధికారులు గ్రామ స్థాయి నుంచి లబ్దిదారుల వివరాలు సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలని సూచంచారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు అందేలా చూడాలని అలాగే గృహ నిర్మాణాలు కూడా చేపట్టేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు


కార్యకర్తలు అధికారుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

## పి జి ఆర్ ఎస్ అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కారం చూపండి - జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్ జూలై 28 ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ నిర్వహించారు. తమకు జరిగిన అన్యాయానికి న్యాయం కోసం సామాన్య ప్రజలు పోలీసు వారిని ఆశ్రయిస్తారని... సమస్యలను సానుకూలంగా విని, చట్ట పరిధిలో విచారణ జరిపి, పూర్తిస్థాయి పరిష్కారం జరిగేలా చూడాలని జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్ర మానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా మరియు సిబ్బంది పాల్గొన్నారు.


అర్జీలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పి జగదీష్

## మాకు న్యాయం చేయండి

### ఏకలవ్య గిరిజన నాయకుడిని ఆశ్రయించిన తల్లిదండ్రులు

అనంతపురం జూలై 28 ప్రభాతవార్త

మా కొడుకును ఓ పేరు మోసిన ప్రైవేట్ స్కూల్లో ఏడవ తరగతి చేర్పించామని, చేర్పించినప్పుడు ఒక ఫీజు, చేరిన తర్వాత మరో రకమైన ఫీజు కట్టాలని వేధిస్తున్నారని గిరిజన బాలుడు తల్లిదండ్రులు ఏకలవ్య గిరి జన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వై వెంకట్రామయ్యకు వెనుక చేశారు. ఈ సంఘటనపై స్పందించిన యన సోమవారం కలెక్టరేట్లో నిర్వ హించిన పి ఆర్ జి ఎస్ లో బాలుడు తల్లిదండ్రులతో వెళ్లి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే స్థానిక రూరల్ పరిధిలోని పాముదాయ్ గ్రామ సమీపంలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్లో ఎరుకల రాజేశ్వరి, ఎరుకుల రమేష్ కుమారుడైన సాకే భరత్ గత ఏడాది ఏడవ తరగతిలో చేర్పించామని, అప్పట్లో ఒక ఫీజు, చేర్చిన తర్వాత మరో రకమైన ఫీజు డిమాండ్ చేశారని ఏకలవ్య ట్రైబ్స్ ఫెడరేషన్ (ఈ టి ఫ్ ) సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు వై. వెంకట్రామయ్య ఆధ్వర్యంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ ను కలిసి వినతి చేశారు. గత ఏడాది ఏడవ తరగతిలో సాకే భరత్ ను శ్రీ చైతన్య కార్పొరేట్ స్కూల్లో తక్కువ ఫీజు కే నాణ్యమైన విద్యను అందిస్తామని యాజమాన్యం తెలిపిందన్నారు. అయితే అప్పట్లో చెప్పిన ఫీజుకు తేడా ఉండడంతో తాము మోసపోయామని వినతి పత్రంలో పేర్కొన్నారు. స్కూల్లో చేరినప్పుడు 50000 రూపాయలు ఫీజు కట్టాలని చెప్పి, అప్పటిదాకా చెప్పిన విధంగా లేకుండా ప్రస్తుతం 70000 రూపాయలు ఫీజు కట్టాలని డిమాండ్ చేస్తున్నారన్నారు దీంతో మా కుమారుని మేము చదివించుకోలేము అని, ఇప్పటికే 50000 రూపాయలు అప్పట్లో చెప్పిన విధంగా చెల్లించామని, అయితే ఇప్పుడు మరో 20,000 కట్టాలని డిమాండ్ చేశారు అన్నారు. దీంతో గిరిజన బాలుడు తల్లిదండ్రులు తాము ఇంత మొత్తంలో డబ్బులు చెల్లించలేమని, మా పిల్లవానికి టి సి ఇస్తే మరో స్కూల్లో చేర్పిం చుకుంటామని అడగగా, అదనంగా 20,000 చెల్లిస్తేనే టి సి ఇస్తామని స్కూల్ యాజమాన్యం డిమాండ్ చేస్తూ వేధిస్తోంది అన్నారు. విద్యా హక్కు చట్టం (2009)ని కార్పొరేట్ స్కూల్స్, కళాశాలలు అతిక్రమించి ఉత్తరాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని తక్షణం తగు చర్యలు తీసుకోవాలని ఏకలవ్య గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వై. వెంకట్రామయ్య అసిస్టెంట్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆ స్కూల్లో టి సి ఇప్పించి, మరో స్కూల్లో 8వ తరగతి చదువుకోవడానికి గిరిజన విద్యార్థికి అవకాశం కల్పించేలా తక్షణ చర్యలు చేపట్టి తగి న్యాయం చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ను కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని లేకుంటే ఏకలో గిరిజన సంక్షేమ సంఘం తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంఘ అధ్యక్షుడు పేర్కొన్నారు.



విద్యార్థి తల్లిదండ్రులు గిరిజన నాయకుడిని ఆశ్రయించగా తక్షణం అసిస్టెంట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన వెంకటరామయ్య

## ప్రభుత్వ వైద్యుడి ఆకస్మిక మృతి

అనంతపురం వైద్యం జులై 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర తిరుపతిలో విధులు నిర్వహిస్తూ ఆకస్మిక ంగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాధర్, గణేష్ అమర్నాథ్ నారాయణ స్వామి లక్ష్మన్న శ్రీరాములు నాగేంద్ర నాగన్న లు తీవ్ర సంతాపాన్ని తెలిపారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జనరల్ మెడిసిన్ వైద్యులుగా సుదీర్ఘకాలం సేవలందించిన డాక్టర్ నరేంద్ర మృతి తీరని లోటని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుండె సంబంధిత రోగులు అనేకమందికి వైద్యం అందించిన ప్రముఖ వైద్యుడు గుండె నొప్పితో మృతి చెందడం బాధాకరమని అన్నారు.

## అధికారులు గ్రామాల పారిశుధ్యం పై అలసత్వం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తా - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.

శింగనమల జులై 28 ( ప్రభాతవార్త )

అధికారులు గ్రామాల పారిశుధ్యం పై అలసత్వం వహిస్తే కఠినం గా వ్యవహరి స్తానని ఎమ్మెల్యే బండారు శ్రావ ణి శ్రీ హెచ్చరిం చారు. ఆమె సోమవారం మండల పరిధిలోని సోధనపల్లి గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.

ఈ సందర్భంగా ఎమ్మె ల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్ప డ్డాక తొలి ఏడాదిలో తల్లికి వందనం. దీపం పథకం.అన్న క్యాంటీన్ల పునర ుద్ధరణ. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ. యువతకు ఉద్యోగాలు. రైతు సంక్షేమం ప్రతి ఇంటికి అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ. మాజీ జడ్పిటిసి శాలిని. జి సి బాబు. టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్ రెడ్డి. మాజీ మండల కన్వీనర్ చిదంబరదొర. గోరంట్ల మారుతి నాయుడు మాజీ సర్పంచ్ అట్టే రామాంజనేయులు. అట్టే శ్రీనివాసులు. మాసూలు చంద్రమోహన్. ఎంపీడీ వో భాస్కర్. ఏఓ అన్వేష్ కుమార్. ఏపీఓ భాగ్యలక్ష్మి. పంచాయతీ కార్యదర్శి షహనా బేగం. ఏకిలా ఆది. చౌడప్ప. దాల్ వీరనారాయణ. శంకర్. మాజీ ఎంపీటీసీ ఓబులేసు చిన్న జాలల పురం సుధాకర్. కాయల రమణ యాదవ్. ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేయడంలో బాబు గ్యారెంటీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులుసైపుల్లా బేగ్

అనంతపురం సిటీ,

జులై 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజలను మోసం చేయడంలో అధికారంలోకి వచ్చిన ప్రతిసారి చంద్రబాబు నాయుడు గ్యారెంటీగా పని చేస్తా రని మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సైపుల్లా బేగ్ విమర్శించారు.నగరంలోని సాయి నగర్ లో నిర్వహించిన "బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ" కార్యక్రమంలో మైనా ర్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను వివరించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని చంద్రబాబు ఎన్ని కల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పారన్నారు. నిరుద్యోగ యువతకు 3000/ నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్న నిజాన్ని ప్రజలు గుర్తించాల న్నారు..హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శిం చారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలిన కూటమి ప్రభుత్వం పాలనను నిలదీయటానికి వైసిపి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హుస్సేన్ పీరా, షేక్ జావీద్, రాజు, ఖాదర్ బాషా, అకీబ్, మనోజ్, పాల్గొన్నారు


.బాబు మోసాలను వివరిస్తున్న సైపుల్లా బేగ్

## గ్రీవెన్స్‌డే కు హాజరుకాని అధికారులు

### :- ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేని అధికారులు

ఆత్మకూరు,

జూలై 28 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజల సమస్యలను పరిష్కారించడానికి ప్రతి సోమవారం మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యాక్రమాన్ని మండల అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు అనడానికి ఉదా హరణ ఆత్మకూరు మండలంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం. సోమవారం మండల కేంద్రంలో ప్రజల సమస్యలపై నిర్వహించిన కార్యక్రమానికి కేవలం నలుగురు మండల అధికారులు మాత్రమే హాజరకావడం గ్రీవెన్స్ కార్యక్రమంపై ఎంత చిత్తశుద్ధి ఉందో తెలియజేస్తుంది. గ్రీవెన్స్ డే కు అధికారులు దుమ్మా కొట్ట డంతో వెలవెలబోయింది.విధులకు రావాల్సి న అధికారులు ఆలస్యంగా కార్యాలయాలకు వచ్చినా గ్రీవెన్స్ సెల్ కు హాజరుకావడం లేదు.దీంతో ప్రజా సమస్యలు పరిష్కారించేందుకు నిర్వహి స్తున్న గ్రీవెన్స్ డే కు మండలాధి కారులు ఏమాత్రం ప్రాధన్యత ఇవ్వడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు.జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మినహా మండల కేంద్రాల్లో గ్రీవెన్స్ లో సమస్యలు పరిష్కారం కావడం లేదని పలువురు బాధితులు పేర్కొంటున్నారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించు కునేందుకు ప్రజలు గ్రీవెన్స్ డే కు వస్తారు.అన్ని శాఖల అధికారులు ఒకేచోట అందుబాటులో ఉంటారని ,తమ సమస్యలు పరి ష్కారమవుతుందని ఆశతో ప్రజలు మండల కేంద్రానికి వస్తే కొంత మంది అధికారులు అందుబాటు ఉంటారు,మరికొందరు కార్యక్రమానికే పూర్తిగా గైర్హాజరవుతారని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.దీంతో ఒక సమస్య కోసం పలుమార్లు ఆఫీసు చుట్టు తిరగాల్సి వస్తోందని,అయిన సమ స్యలు పరిష్కారం కావటం లేదని అధికారులపై ప్రజలు మండిపడు తున్నా రు.జిల్లా కేంద్రంలో నిర్వహించే గ్రీవెన్స్ సెల్ కు వెళ్లి తమ సమస్యలను జిల్లా అధికారులకు తెలియజేస్తే,అదే అర్జీ తిరిగి మండలాధికారుల చేతి వస్తే అసలు ఆ సమస్యలపైనే దృష్టి పెట్టడం లేదని,తమ సమస్యల పరిష్కా రానికి ఎక్కడికి వెళ్లాలో ఎన్నిసార్లు తిరగాలో అర్థ కాక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు.ఇప్పటకైనా గ్రీవెన్స్ డే కు మండల అధికారులు అందురూ హాజరైయ్యే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాని మండల ప్రజలు కోరుతున్నారు.


గ్రీవెన్స్‌సెల్‌కు హాజరైన అధికారులు

## మోసపూరిత హామీల పై రీకాలింగ్

బుక్కరాయసముద్రం,

జూలై 28 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ పిలుపు మేరకు వైఎస్సార్ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బుక్కరాయస ముద్ర ం మండల పరిదిలోని భద్రంపల్లి, బోయకొట్టాల, గోవిందపల్లి, జంతులూరు గ్రామాల్లో ఇంటింటికీ చంద్రబాబు మోసపూ రిత హామీల పై రీకాలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా గ్రామాల్లో చంద్రబాబునాయుడు గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పించిన విధానాన్ని ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని అవాస్తవాల అవగాహన కల్పించారు. ప్రజలను మళ్లీ మోసం చేయడానికి టీడీపీ యత్నిస్తున్నట్లు నేతలు విమర్శించారు.ఈ కార్యక్రమానికి గ్రామాల్లో పెద్దఎత్తున స్థానిక ప్రజలు పాల్గొని చంద్రబాబు విధానాలను వ్యతిరేకిస్తు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసీపీ నాయకులు అంకే ముసలన్న,జం తులూరు లక్ష్మిరెడ్డి,పూల నారాయణస్వామి, సర్పంచు పార్వతి,వడియంపేట అంజి, అంకే నరేష్,మండ్ల ఎర్రినాగప్ప, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి,చికెన్ నారాయణ స్వామి,వెంకటాపురం నగేష్, అంకే నాగరాజు,చెరుకూరి ఆది, పిట్ట సూర్యచంద్రరెడ్డి, ఎ.ఆదెప్ప, బయపరెడ్డి,రంగా,లక్ష్మినారాయణ,జంతులూరు రామ్మోహన్‌రెడ్డి,బుల్లే ఈశ్వరయ్య,నిమ్మల భాస్కర్,మాజీ డీలరు సత్తి,రోటరీపురం నాగరాజు, అనంతసాగర్ కాలని సూరి,రశీదు తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


బోయకొట్టాల్లో రీకాలింగ్ చంద్రబాబు కార్యక్రమం

## జనసేవాదళ్ శిక్షణా కార్యక్రమాలు

బుక్కరాయసముద్రం,

జూలై 28 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రాఘువేంద్రకాలని సమీపంలో సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం జనసేవాదళ్ పేరుతో శిక్షణాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, శింగనమల నియోజకవర్గం కార్య దర్శి నారాయణ స్వామి ముఖ్యఅతిథు లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లడుతూ దేశసేవలో అగ్రభాగాన నిలుస్తుంది జనసేవా దళం,ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితమిచ్చిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వ రరావు సేవలు మనందరికి ఆదర్శమన్నారు.బెనారస్ హిందూ విశ్వవిద్యా లయంలో విద్యనభ్యసిస్తూ యంగ్ కమ్యూనిస్టు లీగ్ స్థాపించి విద్యార్థి లోకాన్ని మతోన్మాద శక్తుల నుంచి రక్షిస్తూ చైతన్య పరచిన నాయకుడు. ప్రజల తరుపున ఎలాంటి పోరాటాలకైనా సిపిఐ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు.ప్రజా పోరాటాల సమయంలో వచ్చే ఇబ్బందులను ఎదుర్కోవడానికి ఆత్మరక్షణ విద్యను నాయకులకు,కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నా మని ఆయన తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ సంతోష్‌కు మార్,జాతీయ నాయకలు మురళికృష్ణ, జాన్సన్ బాబు తదితిరులు పాల్గొన్నారు.


జనసేవాదళ్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

## సంచార హెచ్ఐవి పరీక్ష వాహనం ప్రారంభం


సంచార ఐ సి టి సి వాహనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ. బి దేవి

అనంతపురం వైద్యం జులై 28 ప్రభాతవా ర్తహెచ్ఐవి పరీక్ష చేయించుకోవడానికి అనువుగా రోగుల చెంతకు సంచార హెచ్ ఐవి పరీక్ష వాహనాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబా దేవి సోమ వారం జండా ఊపి ప్రారం భిం చారు ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ఈ వాహనాన్ని సమర్థ వంతంగా వినియోగించ ుకొని హెచ్ఐవి రోగులు కౌన్సిలింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ ,ఏ.వో గిరిజ మనోహర్ ,డెమో నాగరాజు, హెచ్ ఈ ఈ ఓ నాగరాజు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు